19. పెరయా పరిచర్య యందే – యేసు ప్రభువు పెక్కు బోధలు జేసెను పరిసయ్యులు జూచెడి – పరిశుభ్రతను గూర్చి – ఇరుకుద్వారము గూర్చి – హితముగ బోధించి – పరమ విందు దొరికెననియు – సిరిని గూర్చిన కథలు చెప్పి – సిరిని గూర్చిన కథలు చెప్పి – ధరను విశ్వాసమును పెంచను – తగిన బోధలనెన్నో జేసెను ॥శ్రీ యేసు॥

20. బేతనియకు వెళ్ళెను – యేసుడు పిదప బ్రతికించెను లాజరును ఖ్యాతిగ నెఫ్రాయిాం – కుష్ట రోగుల బ్రోచి – ప్రీతిగా న్యాయాధిపతి సుంకరి పరిసయ్యుల – సతిపతుల పరి త్యాగము ధర చంటిపిల్లల నాశీర్వాదము – పేతురుకు ప్రత్యుత్తరము అతి ప్రేమతో వివరించి చెప్పెను ॥ శ్రీయేసు॥

21. చేసె యేసునాథుండు యెరూషలేము – చివరగా ప్రయాణము వాసిగ యెరికోకు – వచ్చి యంధుల బ్రోచి – జూచి జెక్కయ్యను వాసిగ దర్శించి – యేసు మీనా – లయపదేశము జేసి తుదకు బేతనియలో – భాసురముగ మరియచే నభి – షేకమొందెను – మరణమునకై ॥శ్రీ యేసు॥

22. ముప్పదవ సంవత్సరము – ఏప్రెల్ నెలలో గొప్ప పస్కా ముందుగా ఒప్పుగా వాహనము నెక్కి జయధ్వనులతో – గొప్ప సమూహముతో గొబ్బున నరిగెను చెప్పుజాలని సంతసముతో – శిష్యులుండగ యేసునాథుడు – గొప్ప చింతలో మునిగె నాపురి – ముప్పునొందును సరిగ ననుచును ॥శ్రీ యేసు॥

23. సోమవారము రోజున – యేసు ప్రభువు – శపించెనొకచెట్టును స్వామి ఆ దినమున – సరిగ గుడికి వెళ్ళి – పామరులందరి పారదోలిన వెనుక ప్రేమతో రోగులను స్వస్థ పరచి మటంచు బోధలు చేయ నరులు – తామసముతో నిండుకొనుచు – ఏమి జేతు మటంచు సణిగిరి ॥శ్రీ యేసు॥

24. మంగళవారము – చెట్టును యేసు మరల జేచె వి – చారమున సంగతి దెలియక శాస్త్రులు ప్రశ్న ప్రసంగములతో ప్రభుని భంగ పుచ్చ జూడ – రంగు మీరగ మూడు ప్రశ్నలు – రయముగా నుపమానములతో భంగపరచెను వారి యుక్తులు – ప్రభువు పరిసయ్యులను చూచి ॥శ్రీ యేసు॥

25. మోదమొందెను యేసుడు చందా వేయు – బీద విధవను జూచెను ఆదరించెను ప్రభువు మేదిని హెల్లేనియులన్ – యూదజనులంత విరోధించగా ప్రభుని బోధపరచెను యెరుషలేము – మేదిని నాశనము అగునని –ప్రోదిగా లోకాంత వార్తలు – ఆదినముననే చెప్పి వేసెను ॥శ్రీ యేసు॥



26. బుధవారము రోజున – శిష్యుల తోడ – బూర్ణ విశ్రాంతి నొందె – సదయుతన్ గురువారము సంస్కారమును ఇచ్చి – పదిలంబుగా నేసు పరమబోధలు జేసెన్ – ముదముతో తన ప్రియుల కొరకై –ముఖ్యముగ బ్రార్థించి పిదప – సదయుడేసుడు గెత్సెమందున – శత్రువులచే పట్టు వడియె ॥శ్రీ యేసు॥

27. శుక్రవారము నందున యేసు ప్రభువు – పెక్కు శ్రమల నొందెను – అక్రమముగ యూదు – లన్యాయ నేరముల్ – పెక్కు మోపికడకు – పెద్ద నేరస్థుడని – మిక్కుటంపు నీచమైన మ్రానున వ్రేలాడదీసి – పెక్కు బాధలు పెట్టి చంపిరి – ప్రక్కలో బల్లెంబు గుచ్చిరి ॥శ్రీ యేసు॥

28. శనివారము రోజున – యేసు దేహము – సమాధిలో నుండెను – ఘనుడు ఆదివార – మాన సమాధిని విడచె – తనకు తానే యూపి– రినిపోసి – కొన వచ్చె – తన ప్రియులకు అప్పుడప్పుడు కనబడుచు యాదరణ నిచ్చెను – పునరుత్థానుడు యేసు నలుబది – దినములకు – ర్యంతమవనిన్॥శ్రీ యేసు॥

29. మగ్దలేనెమరియకు –మొదటనే యేసు – మరువక కనబడెను – ఇద్దరిలో ప్రభువు – ఇతర స్త్రీలకు పిదప – అద్దినమందున నెమ్మాయి శిష్యులకును – బుద్ధి తెలిసిన పేతురుకు పరి – శుద్ధ తోమా యితర శిష్యుల యొద్ద లేనపుడుండినపుడును ఒద్దికతో కనబడెను ప్రభువు ॥శ్రీ యేసు॥

30. గలిలయలో కనబడెను – ఏడుగురికి – ఘనతిబెరై సరస్సు యొద్ద – తలచి యే ॥శ్రీ యేసు॥

31. బేతనియకు వెళ్లెను. కడువరిసారి – బ్రియ శిష్యులతోడను – ప్రీతిగ వారితో – ప్రియ మొప్ప మాట్లాడి – చేతులెత్తి యటనా – శీర్వదించుచు వారిన్ – భూతలంబును విడిచి యేసు – ఖ్యాతిగ పైకెక్కి పోవగ – దూతలిద్దరు వచ్చి చెప్పిరి దుఃఖపడవద్దంచు వారిన్ ॥శ్రీ యేసు॥

32. పరలోకమున నున్నాడు – ఇప్పుడు మనకై – ప్రార్థన చేయుచున్నాడు తిరిగి వచ్చును ఈ ధరకు యేసుక్రీస్తు నరులందరికి తీర్పు – సరిగా చేయును త్వరలో – మురువుగా తన భక్తులందరి పరమునకు గొనిపోవ సరగన్ – పరమదూతలు పరివృతుండై – అరుగు చున్నాడదియు వినుడి॥శ్రీ యేసు॥

33. ధరలో యేసును నమ్మండి – త్రిత్వము పేర – వర బాప్తిస్మము నొందండి – సరిగ మీరలు క్రీస్తు సంఘము నందున జేరి – పరిశుద్ధ వర్తనతో అరమరలేకను దిరిగి – చిరసుఖములను బొందరండి – పరమ కరుణా – కరుడు యేసుడు – ధర పరములందతడు మనకా దరణ జూపెడు దండి దేవుడు॥శ్రీ యేసు॥